క్లుప్తంగా

రూ.17లక్షలతో అభివృద్ధి పనులు



రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాయకులు

పలాస: సరియాపల్లిలో రూ.17లక్షలతో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నామని పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ, ప్రత్యేక ఆహ్వానితుడు ఉంగ సాయికృష్ణ చెప్పారు. గరుడఖండి పంచాయతీలోని సరియాపల్లిలో కొత్తగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ దువ్వాడ రవి, ఎంపీటీసీ జి.మోహనరావు, సర్పంచ్ ప్రతినిధి బొత్స షణ్ముఖరావు, కొర్ల శివకృష్ణ, సచివాలయ కన్వీనర్ హరి పాల్గొన్నారు.

చింతామణి అమ్మవారికి పూజలు



లల్లూ దంపతుల్ని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

కవిటి: ఉద్దాన ప్రజల ఆరాధ్యదైవం కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారిని ఇచ్ఛాపురం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత నరేష్ కుమార్ అగర్వాలా(లల్లూ), అనితా అగర్వాలా దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. వీరిని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి దుశ్శాలువతో సత్కరించారు.

వృద్ధులకు నిత్యావసర సరుకుల వితరణ



కిట్లు అందిస్తున్న యువజన అధ్యక్షుడు కోటి విజయ్

కాశీబుగ్గ: నూతన సంవత్సరం నేపథ్యంలో కాశీబుగ్గ వైశ్యసంఘం ఆధ్వర్యంలో 50 మంది నిరుపేదలకు మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కాశీబుగ్గ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైశ్య సంఘం యువజన అధ్యక్షుడు కోట్ని విజయ్ ఆధ్వర్యంలో పెద్దల సమక్షంలో వీటిని అందించారు.


పర్యావరణ పరిరక్షణకు కృషి



సోంపేటలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

సోంపేట: పర్యావరణ పరిక్షణకు ప్రతివ్యక్తి కృషిచేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం పట్టణంలో చిల్డ్రన్స్ పార్క్‌లో మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, బీసీ వెల్ఫేర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, మహిళా ప్రచార కమిటీ కన్వీనర్ సీపాన గుణవతి, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

కవిటి జగన్నాథునికి వితరణ



విరాళం అందిస్తున్న పంచానన్ రౌళో

కవిటి: మండలకేంద్రం కవిటిలో వెలసిన 160 ఏళ్ల చారిత్రక ప్రాధాన్యత కలిగిన జగన్నాథ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ప్రవాసాంధ్రుడు, వ్యాపారవేత్త పంచానన్ రౌళో భారీ విరాళం ప్రకటించారు. డిసెంబర్ 4న సాక్షిపత్రికలో వెలువడిన కథనంపై స్పందిస్తూ మంగళవారం కమిటీ సభ్యులతో కలిసి ఆలయాన్ని పరిశీలించారు. అసంపూర్తిగా నిలిచిన మండపానికి శ్లాబ్ వేసేందుకు సిమెంట్, స్టీల్ రాడ్లు ఇచ్చేందుకు అంగీకరించారు. వీటి విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని కమిటీ సభ్యులు తిరుపతి బెహరా తెలిపారు.

రోడ్డు ఆక్రమణపై ఫిర్యాదు



రోడ్డు మధ్యలో వేసిన స్తంభాలు

కోటబొమ్మాళి: మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి మెయిన్ రోడ్డు నుంచి హడ్కోకాలనీకి వెళ్లే సీసీ రోడ్డును స్థానికంగా ఉంటున్న ఓ వ్యక్తి ఆక్రమించి ఇటీవల సిమెంట్ స్తంభాలు పాతారని, ఈ ఘటనపై దర్యాప్తు జరపాలని సర్పంచ్ కాల్ల సంజీవరావు మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో వంశధార కాలువ గట్టుపై ప్రభుత్వం సీసీ రోడ్డు వేసిందని, ఆ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కొందరు స్థానికులు ప్రయత్నాలు చేస్తున్నందున తగుచర్యలు చేపట్టాలని సర్పంచ్ కోరారు.

ప్రజల చెంతకు ప్రభుత్వ వైద్యం



ఇచ్ఛాపురం రూరల్: మండపల్లిలో నేత్ర పరీక్షలు చేసుకుంటున్న ఎంపీపీ బోర పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిన మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మంగళవారం మండపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, జెట్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, సర్పంచ్ పిట్ట శశిరేఖరెడ్డి, కౌన్సిలర్ బచ్చు జగన్, పిట్ట మామయ్యరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, రాంపత్ని చిట్టిబాబు, డాక్టర్ దేవేంద్రరెడ్డి, డాక్టర్ వై.కళ్యాణీ, డాక్టర్ రేవతి భేరి, సెక్రెటరీ నీలాపు శ్రీనులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్యం అందుతోందని మండల సచివాలయ కన్వీనర్ వడ్డి కరుణాకర్, ఎంపీడీఓ ఈశ్వరమ్మ అన్నారు. సర్పంచ్ వడ్డి సరిత సమక్షంలో దోకులపాడులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచి కార్పొరేటు వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు కొయిరి ఢిల్లీ రావు తదితరులు పాల్గొన్నారు.

మందస: మండలంలోని అంబుగాం సచివాలయంలో జగనన్న ఆరోగ్యసురక్ష ఫేజ్–2 శిబిరాన్ని సర్పంచ్ తిరునగిరి వెంకాయమ్మ ప్రారంభించారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. కార్యక్రమంలో హరిపురం సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ తమ్మినాన పాపినాయుడు, డాక్టర్ కణితి స్వరాజ్యలక్ష్మి, సిరిపురం వైద్యాధికారి పృథ్వీరాజ్ సేవలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు టి.సవరయ్య, లక్ష్మీనారాయణ, హేమరాజు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు రూరల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ ఈశ్వరమ్మ



మందస: జగనన్న ఆరోగ్యసురక్షలో రోగులకు వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్లు

వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ టీడీపీ



ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, అగ్నికుల క్షత్రియ సంఘం నేత

వజ్రపుకొత్తూరు: టీడీపీ పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి, గౌతు శిరీష నేతృత్వంలో వెన్నుపోటు, నీచ రాజకీయాలకు తెలుగుదేశం పార్టీ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని అగ్నికుల క్షత్రియ సంఘం నేత, జిల్లా వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దశాబ్ద కాలంగా వెన్నుపోటు రాజకీయాలకు పురుడు పోసి, పెంచి పోషించడమే కాకుండా కుల రాజకీయాలకు ఆజ్యం పోసింది శిరీష తండ్రి శివాజీ అని పేర్కొన్నారు. ఈ ప్రాంతంపై పెత్తందారీలా చలామణీ చేస్తూ ఆస్తులు కూడబెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఇటీవల గౌతు శిరీష అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. మత్స్యకార కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ప్రజల మద్దతుతో ఉన్నత స్థాయికి చేరి, పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి అప్పలరాజును చూసి ఓర్వలేక గౌతు శిరీష అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అగ్నికుల క్షత్రియులకు పలాస నియోజకవర్గంలో న్యాయం జరిగిందో, అన్యాయం జరిగిందో అందరికీ తెలుసునన్నారు. నీ తండ్రి శివాజీ హయాంలో ఈ ప్రాంతంలో చేసిన మేలేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మత్స్యకార సామాజికవర్గంలో భాగమైన అగ్నికుల క్షత్రియులకు మంత్రి అప్పలరాజు చేసిన రాజకీయ ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని, అందుకు తానే ఉదాహరణ అని పేర్కొన్నారు. తమతో పాటు అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు.

జేఏఓకు సత్కారం



దువ్వాడ మోహనరావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస ఈఆర్ఓ(ఎలక్ట్రికల్ రీజనల్ ఆఫీస్)కార్యాలయంలో పనిచేస్తూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ దువ్వాడ మోహనరావును సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం.వి.గోపాలరావు ముఖ్య అతిథిగా హాజరై దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో పలాస ఎంపీడీఓ రమేష్‌నాయుడు, రీజనల్ ప్రెసిడెంట్ ఎన్.లోకేశ్వరరావు, బ్రాంచ్ అధ్యక్షుడు గార రాజారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.శేఖర్, కోశాధికారి ఎం.హిమగిరి, ఏఈలు భూషణ్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలపై ప్రభుత్వం సానుకూలం



అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ

టెక్కలి/కోటబొమ్మాళి: ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలపై సానుకూలంగా ఉందని.. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా సిబ్బంది తక్షణమే విధుల్లోకి చేరాలని ఐసీడీఎస్ పీడీ పీడీ శాంతిశ్రీ కోరారు. టెక్కలి తహసీల్దారు కార్యాలయం ఆవరణలో అంగన్‌వాడీ ధర్నా శిబిరాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఇప్పటికే అంగన్‌వాడీ వర్కర్ల జీతాలను రూ.11,500 చేశారని, మినీ అంగన్‌వాడీ, సహాయకుల జీతాలను రూ.7 వేలకు పెంచారని గుర్తు చేశారు. 2013 నుంచి సాధ్యం కాని సూపర్‌వైజర్ల ప్రమోషన్ ప్రక్రియను ప్రస్తుత ప్రభుత్వం 560 గ్రేడ్–2 సూపర్‌వైజర్ల పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. ఈమెతో పాటు పీఓ శోభారాణి, ఏసీడీపీఓ ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్లు జలజాక్షి, శారదాబాయి, సంధ్యారాణి, లక్ష్మీ పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాలు సమ్మె విరమించి విధుల్లో చేరాలని ఐసీడీఎస్ పీడీ బగాది శాంతిశ్రీ అన్నారు. కోటబొమ్మాళి ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో ఉన్న అంగన్‌వాడీలతో పీడీ చర్చలు జరిపారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి



పశువుల టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో 1962 టోల్ ఫ్రీ నంబరుతో మొబైల్ వాహనాల ద్వారా పశు వైద్యం అందజేసేలా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మంగళవారం టెక్కలి మండలం లింగాలవలసలో పశు వ్యాధి నియంత్రణ టీకాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పశు సంవర్థక శాఖ జేడీ ఎ.కిషోర్, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, డీడీ వి.జయరాజ్, ఏడీ రఘునాథరావు, సిబ్బంది పూర్ణచంద్రరావు, కె.చక్రవర్తి, ఆర్.కిషోర్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పెంపు మహోత్సవం

టెక్కలి: రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.2750 నుంచి రూ.3 వేలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో బుధవారం టెక్కలిలో పింఛన్ల పెంపు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సీహెచ్.లక్ష్మీబాయి ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రజాప్రతినిధులు, పింఛన్‌దారుల సమక్షంలో కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

కంచిలి: మండలంలో కొత్తగా మంజూరైన 157 సామాజిక పింఛన్లను పంపిణీ చేసే కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం నిర్వహిస్తున్ను ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ఆవరణలో మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లు హాజరవుతారని పేర్కొన్నారు.

దారితప్పిన ఆవుల గుంపు

కోటబొమ్మాళి: మండలంలోని తాటిపర్తి గ్రామ పరిసరాల్లోకి మంగళవారం ఆరు ఆవులు వచ్చేశాయి. స్థానికులు గుర్తించి వాటిని సంరక్షించారు. అనంతరం కురుడు పశువైద్యాధికారి లఖినేని కిరణ్‌కుమార్‌కు సమాచారం అందించారు.

ఆవుల సమాచారం తెలిసినవారు 7680854777 సెల్ నంబర్‌కు సంప్రదించాలని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

అలరించిన స్వేచ్ఛా నృత్య ప్రదర్శన



ప్రశంసాపత్రాలతో నాట్యకారులు

ఇచ్ఛాపురం: పట్టణానికి చెందిన స్వేచ్ఛా నృత్య తరంగిణి కూచిపూడి, భరతనాట్యం, జానపద నాట్యశిక్షణాలయం నాట్యకారులు శ్రీశైలం ఆలయంలో చేసిన ప్రదర్శనలు అందరినీ ఆలరించాయని నాట్యాలయం అధ్యక్షుడు కె.గోవిందరావు తెలిపారు. ధర్మపదం కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక నాట్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలతో నాట్యకారులను సత్కరించినట్లు పేర్కొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కంచిలి: మండలంలోని బూరగాం గ్రామంలో మంగళవారం బూరగాం యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో పలాస

పలాస: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు హయాంలో పలాస రూపు రేఖలు మారిపోయాయని పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు అన్నారు. తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పలాస నియోజకవర్గం నేడు అన్నివిధాలా అభివృద్ధి చెందిందని వివరించారు. మళ్లీ వైఎస్సార్‌సీపీ గెలిపించాలని కోరారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే మళ్లీ దోపిడీ పాలన సాగుతుందన్నారు.

ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్ల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ దాశరథి, ఉపాధ్యాయులు

వజ్రపుకొత్తూరు: పదో తరగతి విద్యార్థులకు అవసరమైన ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్స్ పుస్తకాన్ని మంగళవారం ఎంఈఓ డి.దాశరథి ఆవిష్కరించారు. సనపల రాధాకాంత్ చైర్మన్‌గా ఏర్పాటైన కన్నయ్య మాస్టర్ ఎడ్యుకేషనల్ చారిటీ సంస్థ రూ.లక్ష వ్యయంతో ఈ పుస్తకాలు ముద్రించారు. నియోజకవర్గంలో 1200 మంది విద్యార్థులకు వీటిని అందిస్తున్నట్లు తెలిపారు. హుకుంపేట ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కళ్యాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కింతలి సుజాత, కోశాధికారి కె.జయరాం, ఉపాధ్యక్షుడు కె.సంజయ్, ఉపాధ్యాయులు సీహెచ్.సుగుణ, అంజనీకుమార్, లోకేష్, జగదీష్, యూటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు



అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

ఇచ్ఛాపురం రూరల్: సేంద్రియ ఎరువుల వినియోగంతో పంటల్లో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌చార్జి మద్దిల చిట్టిబాబు అన్నారు. మంగళవారం పాయితారిలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ కషాయాల తయారీ, సేంద్రియ ద్రావణం తయారీ విధానాలు, ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీలు కందాల కుమారీ, తులసయ్య, రైతులు పాల్గొన్నారు.

నేడు శారదాదేవి జయంత్యుత్సవం

కాశీబుగ్గ: కాశీబుగ్గ శారదానగర్‌లో వివేకానంద, రామకృష్ణ ఆశ్రమంలో శారదదేవి 171వ జయంతి మహోత్సవం బుధవారం నిర్వహిస్తున్నట్లు సంఘ కోశాధికారి ఇచ్ఛాపురం కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మధ్యాహ్నం అన్నసమారాధన ఉంటాయని పేర్కొన్నారు.

టీడీపీ తప్పుడు ప్రచారం తిప్పికొట్టండి



మాట్లాడుతున్న పేరాడ తిలక్

నందిగాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పిలుపునిచ్చారు. మంగళవారం కల్లాడ పంచాయతీ కైజోలలో మడపాల తిరుపతి రావు, పద్మ బుల్లినాయుడు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి పాల్గొన్న తిలక్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం నాయకులు జన్మభూమి కమిటీల పేరుతో దోచుకునేవారిని, నేడు పైసా లంచం లేకుండా పథకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. అయినా టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. పేదల పక్షనాతిగా ఉన్న జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, అందుకు ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, రేగల కూర్మారావు, చిన్ని జోగారావు, అంబోడి విష్ణు, బార్నాన బాలక్రిష్ణ, పోలాకి మోహనరావు, తమిరె దేవేంద్ర, నందిగాం శ్యామసుందరరావు, పద్మ లుసేశ్వరరావు, కొప్పల ధనుష్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

5న ఆదివాసీ సదస్సు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మందస: మండలంలో గిరిజన ప్రాంతమైన కొండలోగాంలో ఈ నెల 5న జరిగే ఆదివాసీ సదస్సును విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. కొండలోగాంలోని సవర చిలకమ్మ స్మారక స్థూపం వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటయోధురాలు, ఆదివాసీ ధీరవనిత సవర చిలకమ్మ 28వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 5న గిరిజన హక్కులు, చట్టాలు, 5, 6 షెడ్యూల్ తదితర సమస్యలపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. సదస్సులో ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటారని, అరుణోదయ సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉంటాయని తెలిపారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాలు, ఆదివాసీ నాయకులు పి.కుసుమ, సార జగన్, రాపాక మాధవరావు, జె.అప్పయ్య, ఎస్.నారాయణ, ఎస్.గణేశ్, ఎస్.చంద్రిక, శేఖర్, రాజారావు, ఎస్.సొంబ్ర, జోగారావు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ ఫలాలు



పథకాల లబ్ధిని వివరిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసిన సచివాలయం, వలంటీర్ వ్యవస్థలతో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు చేరువవుతున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలోని పెద్దబ్రాహ్మణవీధి, మండాపొలం కాలనీ ప్రాంతాల్లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. నాలుగున్నరేళ్లుగా అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయా ప్రాంతాల్లో చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బి.హరి, ఎంపీటీసీ పి.హేమలత, వార్డు సభ్యుడు పీత రమణబాబు, టి.లోకేశ్వరరావు, ఆట్ల రవి, నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి, నవీనా, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎన్.శంకర్, జి.అప్పలరెడ్డి, జి.మోహన్‌రెడ్డి, పి.శ్రీనివాస్, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

బ్రాహ్మణతర్లా విద్యార్థిని ప్రతిభ



పలాస: బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.త్రివేణికి ప్రకృతియే గురువు అనే అంశంపై జరిగిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం లభించింది. శ్రీసత్యసాయి సేవా సంస్థలు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచినందుకు ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.వైకుంఠరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాదారు పాసపుస్తకాల పంపిణీ

పలాస: అల్లుకోల గ్రామ సచివాలయంలో మంగళవారం పంచాయతీ గ్రామసభ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంతో పాటు వివిధ గ్రామాభివృద్ధి పనులపై చర్చించి ఆమోదం తెలిపారు. భూముల రీ సర్వేకు సంబంధించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను సర్పంచ్ దువ్వాడ వామాక్షి చేతుల మీదుగా అందజేశారు. పంచాయతీ కార్యదర్శి సద్గుణరావు, వార్డు సభ్యులు ఎస్.జాకోబ్, గుంట సత్యనారాయణ, ఈదు శ్రీను, చిరంజీవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ మిషన్ జిల్లా ఉపాధ్యక్షునిగా స్టాలిన్

టెక్కలి: హ్యూమన్ రైట్స్ మిషన్ జిల్లా ఉపాధ్యక్షునిగా టెక్కలికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు డి.ఎ.స్టాలిన్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ నాయక్ జారీ చేసిన ఉత్తర్వులను మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

జై భీమ్‌సేన జిల్లా అధ్యక్షుడిగా ఈశ్వరరావు

సోంపేట: జైభీమ్‌సేన జిల్లా అధ్యక్షుడిగా బుష్క ఈశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జైభీమ్ సేన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని వ్యవస్థాపక అధ్యక్షుడు నగిరి మోహనరావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా ఎన్నికై న ఈశ్వరరావును సంఘ ప్రతినిధులు అభినందించారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శిగా వినోద్

కాశీబుగ్గ: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మద్దిల వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల నెల్లూరులోని శెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక జరిగింది. వినోద్ స్వగ్రామం పలాస మండలం చిన్న గురుదాసుపురం. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు అభినందనలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో భవానీ పూజలు

టెక్కలి రూరల్: స్థానిక పట్టుమహాదేవి కోనేరు గట్టుపై లలిత త్రిపురసుందరి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టెక్కలి పరిధిలో సుమారు 50 మంది భవానీలు ఇరుముడి సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రధానార్చకులు తర్లా శివకుమార్, భక్తులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతల ఊరేగింపు

కాశీబుగ్గ: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు మంగళవారం పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీకి చేరుకున్నాయి. జనవరి 1 నుంచి 15 వరకు జరిగే శ్రీరామ పూజిత అంక్షితల వితరణ మహోత్సవంలో భాగంగా పలు వీధుల్లో పర్యటించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి: తలతంపర పంచాయతీ మజ్జిపుట్టుగకు చెందిన వైఎస్సార్ సీపీ నేత కులుమొని మజ్జి(67) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. కుత్తుం గ్రామానికి చెందిన బొర్ర రామారావు అనారోగ్యంతో ఉన్న విషయాన్ని తెలుసుకొని ఆయనను కూడా పరామర్శించారు. కార్యక్రమాల్లో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, తలతంపర సర్పంచ్ జగబంధు దొళాయి, ఎంపీటీసీ సభ్యుడు బృందావన్ సాహు, వైఎస్సార్‌సీపీ నేతలు మాదిన ధనుంజయ, కీలు సత్యనారాయణ, భైరవిసాహు, మోహన్ మజ్జి, ఖేత్రో దొళాయి పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధే లక్ష్యం



సోంపేట: పంచాయతీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో చర్చివీధిలో రహదారి నిర్మాణానికి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి, పంచాయతీరాజ్ జేఈ రమేష్, పార్టీ నాయకులు మల్లా వెంకటరమణ, పొందర లోకనాథం, దొండపాటి శ్రీను, తంగుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.